విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శనివారం 5 అక్టోబర్ 2024 | పేజీలు : 4 వేల : 2.00

# రాష్ట్రంలో డీజేల మోత బంద్!




**మన వార్త** రాష్ట్ర వ్యాప్తంగా వేడుకలు, బరాత్‌లు, ర్యాలీల్లో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగంపై నిషేధం అమలు కానుంది. డీజేల వినియోగంపై పదేళ్లుగా ఉన్న ఆంక్షలను కచ్చితంగా అమలు చేసేందుకు పోలీసు శాఖ సిద్ధమవుతోంది. డీజే లతో పెరుగుతున్న శబ్ద కాలుష్యం, మితిమీరిన చప్పుడుతో మనుషుల ఆరోగ్యంపై దుష్ప్రభావం తదితర కారణాలతో డీజే మోతలను ఆపాలని పోలీసు శాఖ నిర్ణయించింది. డీజేల వాడకం వల్ల తలెత్తే సమస్యలు, శాంతిభద్రతల పరంగా ఎదురయ్యే ఇబ్బందులు, నిషేధంపై తీసుకోవాల్సిన నిర్ణయానికి సంబంధించి పోలీసు శాఖ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.ఆ నివేదిక పరిశీలన అనంతరం డీజేల వాడకంపై నిషేధానికి సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేయనుంది. నిబంధనల ప్రకారం నివాస సముదాయాలు ఉన్న ప్రాంతంలో పగటి పూట 55 డెసిబుల్స్, రాత్రి వేళ 45 డెసిబుల్స్ శబ్దం వరకు మాత్రమే అనుమతి ఉంటుంది. ఈ నిబంధనను ఇకపై కచ్చితంగా అమలు చేయనున్నారు. నిజానికి వినాయక చవితి అనంతరం అన్ని వర్గాల వారితో సమావేశమైన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్.. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో డీజేల వాడకంపై నిషేధం విధించారు. ఆ తర్వాత రాచకొండ, వరంగల్ కమిషనర్లు కూడా వేర్వేరుగా అదే తరహా ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పుడు భవిష్యత్తు పరిణామాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా నిషేధాన్ని అమలు చేయనున్నారు.ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం...డీజేలు ఉపయోగించడం వల్ల సాధారణంగానే 100-150 డెసిబుల్స్ శబ్దం ఉత్పత్తి అవుతుంది. పరిమితికి మించిన శబ్దం ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతుంది. డీజే సౌండ్ సిస్టమ్స్ చప్పుళ్ల మధ్య డ్యాన్సులు చేస్తూ పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా ఉన్నాయి. ఆరోగ్యంగా ఉన్న మనిషి 45 -55 డెసిబుల్స్ శబ్దాన్ని భరించగలరు. అంతకుమించి శబ్దం వింటే అధిక రక్తపోటు, గుండె పనితీరు అదుపు తప్పడం, నాడీ వ్యవస్థపై ఒత్తిడి వంటి సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. డీజే శబ్దం వల్ల ఇతరులతో పోలిస్తే గర్భిణీలకు అధిక ముప్పు.డీజేలతో అనవసర ఇబ్బందులు.. ఉత్సవాలు, ఊరేగింపులు, శుభకార్యాల్లో డీజే వాడకం వల్ల అనవసర సమస్యలు తలెత్తుతున్నాయి. డీజే వాడకంపై పదేళ్లుగా నిషేధం ఉంది. ఈ నిషేధాన్ని ఇక పక్కాగా అమలు చేస్తాం అని జితేందర్, డీజీపీ అన్నారు.

# రైతులకు బిగ్ అలర్ట్ రైతు భరోసా

## రైతు బీమాపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన




**మన వార్త** రైతు భరోసా, రైతు బీమాపై మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రతి ఎకరాకు పంట బీమా చేస్తాం. త్వరలోనే రూ. 2 లక్షల రైతు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తాంరుణ మాఫీ పూర్తి కాగానే రైతు భరోసా అమలు చేస్తాం.. ఈ సీజన్?లో కొనుగోలు చేసే సన్న వడ్లకు క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ చెల్లిస్తాం" అని ప్రకటించారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్?ను ఇవాళ (అక్టోబర్ 4) నిజామాబాద్?లో కాంగ్రెస్ కార్యకర్తలు సన్మానించారు. మహేష్ కుమార్ గౌడ్ సన్మాన సభకు మంత్రి తుమ్మల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జోడు గుర్రాళ్ల పని చేస్తూ.. తెలంగాణ ప్రజలు ఆకాంక్షలను నెరవేర్చుతారని అన్నారు. వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని.. రైతును రాజును చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. త్వరలోనే అన్ని జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ట్రాఫిక్ సమస్యకు చెక్..

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం




**మన వార్త** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కు చుట్టూ రోడ్ల విస్తరణకు అనుమతి ఇచ్చింది.సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు శుక్రవారం పరిపాలన అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం కేబీఆర్ పార్కు చుట్టూ ఆరు జంక్షన్ల అభివృద్ధికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు రూ. 826 కోట్లు కేటాయించింది. రూ. 421 కోట్లతో తొలి దశలో జూబ్లీచెక్ పోస్టు వద్దనున్న పార్కు ఎంట్రన్స్ జంక్షన్లు అభివృద్ధి చేయనున్నారు. రెండో దశలో రోడ్ నెంబర్ 45 జంక్షన్, ఫిల్మ్ నగర్ జంక్షన్, మహారాజా అగ్రసేన్, క్యాన్సర్ ఆసుపత్రి జంక్షన్‌ను అభివృద్ధి చేయనున్నారు. కాగా, హైదరాబాద్ మహా నగరానికి కేబీఆర్ పార్క్ నడిబొడ్డుగా మారింది. నగరంలోని ప్రధాన ప్రాంతాలకు వెళ్లాలంటే ఈ పార్కు నుంచే వెళ్లాలి. ముఖ్యంగా ఐటీ కారిడార్‌లోని గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాలను కలిపే ముఖ్యమైన రహదారులు కేబీఆర్ పార్క్ నుంచి ఉన్నాయి. దీంతో పలు ప్రాంతాలకు అనుసంధానంగా ఉన్న కేబీఆర్ పార్కు చుట్టుపక్కల రోడ్లన్నీ ఎప్పుడు రద్దీగా ఉంటాయి. జంక్షన్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు కేబీఆర్ పార్కు చుట్టూ రోడ్ల విస్తరణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## నిరంతరం పేదల కోసం తాపత్రయపడే నాయకులు రత్నాకర్ రావు

# మంత్రి శ్రీధర్ బాబు




**మన వార్త** భావితరాలకు దశదిశ నిర్దేశించి జీవితం అంకితం చేసిన నాయకులు జువ్వాడి రత్నాకర్ రావు అని మంత్రి శ్రీధర్ బాబు కొనియాడారు. మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ జయంతి (అక్టోబర్ 4) సందర్భంగా కోరుట్లలో ఇవాళ ఆయన విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా నాన్న శ్రీపాదరావు చనిపోయినప్పుడు నన్ను రత్నాకర్ రావు, జీవన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి రాజకీయాలలోకి తీసుకొచ్చారని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు గుర్తు చేసుకున్నారు. శాసనసభ్యునిగా, జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నా వెనుక ఉండి నడిపించింది రత్నాకర్ రావు, జీవన్ రెడ్డి అని అన్నారు. పేదలకు అండగా ఉండాలని నిరంతరం తాపత్రయపడే నాయకులు రత్నాకర్ రావు అని ప్రశంసించారు. దేవాదాయ శాఖ మంత్రిగా దీప దూప నైవేద్య కార్యక్రమం చేపట్టి దేవాలయాలలో దీపం వెలిగించి ఆదర్శంగా నిలిచారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోనే కీలక నాయకుడు జువ్వాడి రత్నాకర్ రావు అని వ్యాఖ్యానించారు. రైతుల కోసం అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి వెంటపడి కోరుట్లలో వెటర్నరీ కాలేజ్ ఏర్పాటు చేసిన మహనీయుడు రత్నాకర్ రావు అని గుర్తు చేశారు. వెటర్నరీ కాలేజ్ ఏర్పాటుతో ఇక్కడ ఎందరో యువకులకు ఉద్యోగ అవకాశం లభించదని తెలిపారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## అత్తింటి వేధింపులకు వివాహిత

# ఆత్మహత్య




**మన వార్త** తెత్తింటి వేధింపులను తట్టుకోలేక ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివాహమై రెండేళ్లు కావస్తున్న పిల్లలు పుట్టడం లేదని నీ చెల్లెల్ని పెళ్లి చేసుకుంటా లేదా మరో ఎవరినైనా పెళ్లి చేసుకుంటా నాకు విడాకులు ఇవ్వమంటూ భార్యను వేధింపులకు గురిచేశాడు ఓ దుర్మార్గపు భర్త..దీనితో తీవ్ర మనస్థాపానికి గురైన మహిళ ఆత్మహత్యకు పాల్పడింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామానికి చెందిన భూక్యా రేణుక కు, టేకులపల్లి మండలం దంతాల తండా కు చెందిన భూక్య బాబూలాల్ కు 2022లో వివాహమైంది... రెండేళు అయినా సంతానం కలుగకపోవడంతో అత్తింటి వారు వేధింపులకు దిగారు.. కుటుంబసభ్యులు నువ్వు గొడ్రాలివి.. అంటూ హింసించడం మొదలు పెట్టారు. నీవు విడాకులు ఇస్తే బాబూలాల్? కు మరో పెళ్లి చేస్తామని రేణుక ను కుటుంబసభ్యులు ఒత్తిడి చేశారు.. రేణుక విడాకులు ఇస్తే సరే, లేదంటే రేణుక చెల్లి కళ్యాణి ని ఇచ్చి వివాహం చేయాలని షరతులు పెట్టి హింసించారని మృతురాలి కుటుంబసభ్యులు ఆరోపించారు.పిల్లల విషయంలో రేణుకకు, భర్తతో.. అత్తమామలతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ వివాదం తీవ్ర రూపం దాల్చడంతో రేణుక పుట్టింటికి వెళ్లింది. తల్లిదగ్గరే జీవిస్తుంది. అత్తింట్లో జరిగిన గొడవలు ఆమెను మానసిక క్షోభకు గురి చేయడంతో సెప్టెంబర్? 27న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పొలాల్లో కలుపునకు జల్లే మందును తాగి రేణుక తాగింది. దీనిని గమనించిన కుటుంబసభ్యులు పాల్వంచ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం.. తరువాత మెరుగైనచికిత్సకోసం.

# క్రికెట్ అభిమానులకు అసౌకర్యం కలగవద్దు



**-టీ 20 మ్యాచ్ నిర్వహణకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు: కమీషనర్ సుధీర్ బాబు ఐపిఎస్**

**ఉప్పల్, అక్టోబర్ 04, మన వార్త**

ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఈ నెల 12 తారీకున జరగనున్న టీ 20 క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ ఉప్పల్ స్టేడియంలో డీసీపీలు, ఏసిపిలు, జిహెచ్ఎంసి, ఫైర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుంచి హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ మాట్లాడుతూ, రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మ్యాచ్ నిర్వహణకు అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశం అని, ఎన్ని సవాళ్ళు ఎదురైనా తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్టు పేర్కొన్నారు. టికెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా చూడాలని నిర్వహణ బృందానికి సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉ ఒడేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధారణ వాహనదారుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, ఉప్పల్ ప్రధాన రహదారి మీద ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. నకిలీ టికెట్లు అమ్మేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి పుకార్లనూ నమ్మవద్దని తెలిపారు. ఈ సమావేశంలో డిసిపి మల్కాజ్ గిరి పద్మజ ఐపిఎస్, హెచ్ సి ఎ ప్రెసిడెంట్ జగన్మోహన్రావు, హెచ్ సిఎ వైస్ ప్రెసిడెంట్ దల్జీర్ సింగ్, ఎస్ఓటి డిసిపి రమణారెడ్డి, విమెన్ సేఫ్టీ డిసిపి ఉషా విశ్వనాథ్, డీసీపీ ఎస్బి కరుణాకర్, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి




**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ అక్టోబర్ 4(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):**

ఖరీఫ్ సీజన్ సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సాఫీగా సాగేటట్టు పటిష్ట చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఖరీఫ్ సీజన్లో రైతుల నుండి కొనుగోలు చేసే ధాన్యం ప్రక్రియకు సంబంధించి వ్యవసాయ, పౌర సరఫరాలు, డీఆర్డీవో ఐకేపీ, మార్కెటింగ్, తూనికలు-కొలతలు, రవాణా, తదితర శాఖల అధికారులతో పాటు రైస్ మిల్లుల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి ఏవైన ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేసి ఫిర్యాదులు స్వీకరించాలన్నారు. వాటికి సంబంధించిన వివరాలతో నివేదికను అందజేయాలన్నారు, టాస్క్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ కమిటీ ఏర్పాటు చేయాలని, సమస్యల పరిష్కారానికి కమిటీ చర్యలు చేపడుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి నిర్వాహకులకు మెలకువలు తెలియజేయాలనీ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ,తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ముగ్గురు చిన్నారులు మృతి చెరువులో ఊపిరాడక చనిపోయారు



**మన వార్త ప్రతినిధి మేడ్చల్ జిల్లా మూడ్చింతలపల్లి మండల్ అక్టోబర్ 4 శుక్రవారం :**

ముగ్గురు చిన్నారులు మృతి మేడ్చల్ జిల్లా కొల్తూరు గ్రామం లో విషాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శామీర్పేట్ పరిధి మూడుచింతలపల్లి మండలం కొల్తూరు చెరువులో పడి ముగ్గురు చిన్నారులు మృతిచెందారు. దసరా సెలవుల నేపథ్యంలో హర్ష, మణికంఠ, మనోజ్ ఇంటి దగ్గర నుంచి ఆడుకుంటూ చెరువులో ఈత కొడదామని దిగి ఊపిరాడక చనిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నట్టుగా తెలిపారు .

# అక్రమ ఇసుక రవాణాలో బుడ్డగూడెం.. గాడ నిద్రలో అధికారులు..!



**-బుడ్డగూడెం గ్రామస్తులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న అక్రమ ఇసుక రవాణాదారులు....**

**అక్రమ ఇసుక రవాణా వాహనాలతో నష్టపోతున్న రైతులు...**

**(బూర్గంపాడు /మనవార్త, 04 అక్టోబర్, 24)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సోంపల్లి పంచాయతీ పరిధిలో గల బుడ్డగూడెం గ్రామంలో నిత్యం అక్రమ ఇసుక రవాణా జరుగుతోంది. ఇది అధికారుల కనుసైగల్లో జరగటం కోసం మెరుపు. బుడ్డగూడెం గిరిజన ప్రాంతం కావటంతో కొందరు రాజకీయ ప్రబుద్ధులు వారి స్వార్థపూరిత రాజకీయాల కోసం కొంతమంది ట్రాక్టర్ యజమానులను ఆ నాయకుడు వెంట తిప్పుకుంటూ బుడ్డగూడెం గ్రామ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఆ ఘనుడు. అర్ధరాత్రి అయితే చాలు జెసిబి యంత్రాలతో పదుల ట్రాక్టర్లతో సహాయంతో వందల ట్రిప్పుల తోలకాలు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న పట్టించుకోని సంబంధిత అధికారులు. మునుపటి ప్రభుత్వం గతంలో ట్రాక్టర్ యజమానులపై రౌడీషీట్లు నమోదుచేసి కొంత అరికట్టే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పటి అధికార ప్రభుత్వంలో బుడ్డగూడెం అక్రమ ఇసుక రవాణాలో బూర్గంపాడు మండలంలోనె మొదటి స్థానం ఉన్నట్టు బాహ్యంగానే ప్రజలు గుసగుసలాడుతున్నారు. అక్రమ ఇసుక రవాణాదారులకు రాజకీయ మరియు అధికారుల అండదండలు మెండుగా ఉండటంతో అడ్డు అదుపు, రాత్రి పగలు తేడా లేకుండా భారీ యంత్రాల సహాయంతో యదేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నప్పటికీ పట్టించుకోని అధికారులు. నెలవారి వసూళ్లకు అధికారులు అలవాటు పడటంతో సామాన్య ప్రజలకు చెవులో జోరీగా లాగా ఇసుక ట్రాక్టర్లు మితిమీరిన పోకడలు. సంబంధిత అధికారులు ఇకనైనా చొరవ తీసుకొని అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ఈ సందర్భంగా గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయండి



**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ అక్టోబర్ 4(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):**

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఏర్పాటు చేసిన అధికారుల బృందాలు వాటిని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి ఆ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ పురోగతి, వాటికి సంబంధించిన అంశాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ ధ్రువీకరణ కోసం ఏర్పాటు చేసిన ప్రతి బృందం రోజుకు ఇరవై దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటికి సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను అదే రోజు అందజేయాలన్నారు. ధ్రువీకరణ కోసం ఏర్పాటు చేసిన అధికారుల బృందాలలో కొందరు ఇటీవల బదిలీ కాగా దీనిపై కలెక్టర్ స్పందిస్తూ బదిలీ అయిన వారి స్థానంలో కొత్తగా వచ్చిన వారికి తగిన తర్ఫీదు ఇచ్చి క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

# విద్యార్థి దశలో ట్రాఫిక్ నిబంధనలు నేర్చుకోవడం చాలా ముఖ్యం




**-మైనర్ డ్రైవింగ్ చట్ట ప్రకారం నేరం, ప్రమాదకరం...**

**-ట్రాఫిక్ సిఐ మురళి....**

**గజ్వేల్ అక్టోబర్ 04(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు తక్కువగా జరిగే అవకాశం ఉ ఒటుందని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి అన్నారు. శుక్రవారం గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ 33 తెలంగాణ బెటాలియన్ సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో ఎన్సిసి విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం హెల్మెట్ లేకపోవడమేనని, అతివేగం నిద్రలేమి తనముతో వాహనాలు డ్రైవ్ చేయడం సరికాదన్నారు. గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 33 తెలంగాణ బెటాలియన్ సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్సిసి కంబైండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ విద్యార్థుల కు ఎంతగానో ఉ పయోగపడుతుందన్నారు. ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు.

ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసిన సందర్భంలోనే తప్పకుండా హెల్మెట్ కొనాలని, హెల్మెట్ లేకుండా ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపరాదని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితి నుండి తప్పించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో హెల్మెట్ లేకుండా నడపనని ప్రమాణం చేయించాలన్నారు. పుట్టినరోజు వంటి వేడుకలకు హెల్మెట్ బహుమతి గా ఇవ్వాలని తెలిపారు. 18 సంవత్సరాల తరువాత వాహనం నడిపే ప్రతి ఒక్కరు లైసెన్స్ తీసుకోవాలని కోరారు. ట్రాఫిక్ నిబంధన అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయబడడంవలన ఉద్యోగ నియామకాల సమయం లో ఇబ్బంది ఎదురవుతుందని సూచించారు. పెద్దలు లేనప్పుడు మైనర్ బాలబాలికలు వాహనాలు నడపవద్దన్నారు. రూల్స్ అతిక్రమించి వాహనాలు నడిపినప్పుడు మైనర్ తో పాటు వాహనం యజమాని పై కేసు నమోదు చేస్తామన్నారు. మద్యపానం సేవించి నడపడం వలన ప్రమాదం తీవ్రత ఎక్కువ ఉంటుందన్నారు. మద్యపానం చేసిన తర్వాత వాహనాలు నడపరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబేదార్ మేజర్ రామ్ హరి ఎఏన్ఓ, లెఫ్టినెంట్ డాక్టర్ ఆర్ మహేందర్ రెడ్డి, ఎన్సిసి క్యాడేట్స్,తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో తొలి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 4( మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ(రూరల్): మండల పరిధిలోని జగన్నాథపురం పెద్దమ్మ తల్లి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా తొలి పూజ కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. వారితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, ఆలయ ఈవో రజినీ కుమారి, ప్రధాన అర్చకులు యం రవికుమార్ శర్మ, ఐ నర్సింహ మూర్తి, పి దుర్గ ప్రసాద్ శర్మ, పద్మనాభ శర్మ, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులుబండి. నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు డి సుధాకర్, నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, శరగారపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, చెరుకూరి శేఖర్, వై వెంకట్రామయ్య, వైఎస్ గిరి, ఎస్ ఏ రహిమాన్, ఎస్కే కరీం, ఎస్.కె లాల్ పాషా, ఆదినారాయణ, జకరయ్య, ఆవుల సతీష్, చెన్నయ్య, చిల్లా కృష్ణ, బొమ్మేన సత్యనారాయణ, మద్దుల వీర మోహన్ రావు, వేములపల్లి శేఖర్, భూక్య విజయ్, బానోత్ రంజిత్, మాలోత్ హరి పల్లపు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 4( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే నా లక్ష్యం. కేటీపీఎస్ కాంప్లెక్స్ లో నూతనంగా 800 మెగావాట్ల నూతన స్టేజ్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నాం. అతి త్వరలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన ఉ ఒటుంది. ఎయిర్ పోర్ట్ నెలకొల్పటానికి ప్రయత్నాలు సాగుతున్నవి. విలేకరులకు ఇంటి స్థలాలు కేటాయించడానికి అనువైన స్థలం చూసి ప్రతి ఒక్కరికి కేటాయిస్తాం. రానున్న రోజుల్లో నియోజకవర్గ రూపురేఖలను మారుస్తాం. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు బైపాస్ రోడ్లు నిర్మాణం జరగబోతుంది. ఇప్పటికే పరిపాలన అనుమతులు వచ్చాయి. ఐటీ హబ్, ఇండస్ట్రియల్ ఏరియా ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాల అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తాం. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని తోటి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు డి సుధాకర్, నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, శరగారపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, చెరుకూరి శేఖర్, వై వెంకట్రామయ్య, వైఎస్ గిరి, ఎస్ ఏ . రహిమాన్, ఎస్కే కరీం, ఎస్.కె లాల్ పాషా, ఆదినారాయణ, జకరయ్య, ఆవుల సతీష్, చెన్నయ్య, చిల్లా కృష్ణ, బొమ్మేన సత్యనారాయణ, మద్దుల వీర మోహన్ రావు, వేములపల్లి శేఖర్, భూక్య విజయ్, బానోత్ రంజిత్, మాలోత్ హరి పల్లపు ఆదినారాయణ, నాగమల్ల సత్యనారాయణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# సింగభూపాలెం చెరువు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 4( మన వార్తా ప్రతినిధి)**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాత నగర్ మండలం సింగ భూపాలెం చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వారితోపాటు ఇరిగేషన్ శాఖ డి ఇ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు సింగబుపాలెం గ్రామ ప్రజలు సుజాత నగర్ మండల నాయకులు పాల్గొన్నారు

## లక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం



**అక్టోబర్ 4 మన వార్త ప్రతినిధి** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం కల్వకుర్తి లో ఈరోజు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు అమ్మవారు ధనలక్ష్మి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. 20 లక్షల నగదు తో అమ్మవారిని ఎంతో దేదీవ్యమానంగా అమ్మవారిని అలంకరించడం జరిగింది. ఉదయం సుప్రభాత సేవతో మొదలై దంపతులచే సామూహిక కుంకుమార్చనలు, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు మరియు అవోపా వారిచే అమ్మవారికి తిలక ధారణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దేవతలందరికీ నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తదుపరి తీర్థ ప్రసాద వితరణ మరియు భక్తులకు భోజన ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది. సాయంత్రం మురళి మనోహర్ పుట్టి చే హిందుత్వం గురించి హిందూ సంప్రదాయాల గురించి ప్రసంగం ఇవ్వడం జరిగింది. మహిళలచే పారాయణం, కోలాటం, దాండియా మొదలగు కార్యక్రమాలు నిర్వహిండం జరిగింది. దేవాలయ ట్రస్ట్ చైర్మన్ శ్రీ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్ మరియు ఆర్యవైశ్య సంఘం అనుబంధ అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## రేపే మహా జ్ఞాన సమ్మేళనం





**జహీరాబాద్, అక్టోబర్ 4 ( మన వార్త):** అశోక విజయ దశమి సందర్భంగా ఈ నెల 6 న మహ జ్ఞాన సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకలు ఎంజెఎస్ అధ్యక్షులు మనస్తత్వవేత్త విశ్వనాథ్ గోవిఅంస పత్రికా ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ పట్టణం లక్డీకాపూల్ ఏజీ కార్యాలయం ఎదురుగా ఉన్న శాంతి చక్ర సమ్రాట్ కాంప్లెక్స్ లో జరిగే ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పల్లవ వంశ యువరాజు బోధిధర్మ ప్రపంచానికి ఇచ్చిన గొప్ప వరంలాంటి సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్ ప్రదర్శన తో పాటు, ప్రపంచ సాహిత్యానికి మూలమైన త్రిపీటికాలు, ప్రబుద్ధ భారత్ మహనీయుల చరిత్రలు, ఢిల్లీ పార్లమెంటు నుండి తెప్పించిన అసలు భారత రాజ్యాంగం ప్రదర్శన లాంటి ఎన్నో చారిత్రక ఘటనలపై అవగాహన కల్పించడం జరుగుతుందని విశ్వనాథ్ గోవిఅంస తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, అదే విధంగా కార్యక్రమ నిర్వహణకు తమవంతు ఆర్థిక సహకారం 9715131788 ఫోన్ నంబరు ద్వారా అందించాలని కోరారు.

## పాదయాత్రలో పాల్గొని సర్వపాప విముక్తులు కండి



**జహీరాబాద్, అక్టోబర్ 4 ( మన వార్త):** తుల్జా భవాని మందిర పాదయాత్రతో సర్వ పాప విముక్తులు కావచ్చని ఛత్రపతి శివాజీ మహారాజ్ పాదయాత్ర కమిటి సభ్యులు విఠల్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. దాదాపు 800 సంవత్సరాల క్రితం సాక్షాత్తు ఛత్రపతి శివాజీ మహారాజ్ చే నిర్మించబడిన శ్రీ తుల్జా భవాని మాత మందిరానికి పాదయాత్ర ఎంతో మహిమగలదని గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గం పరిధి మొగుడం పల్లి మండలం భవనమ్మ పల్లేలో గల ఈ మందిరానికి అక్టోబర్ 10 గురువారం ఉదయం 8 గంటలకు జహీరాబాద్ పట్టణం భవాని మాత మందిరం నుండి పాదయాత్ర ప్రారంభించబడునని పేర్కొన్నారు. ఇట్టి పాదయాత్రలో జహీరాబాద్ ప్రాంత హిందూ బంధువులంతా అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఆకట్టుకున్న చిన్నారి తమోజ్ఞ వల్లి అభినయం



**గజ్వేల్ అక్టోబర్ 04(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక, నృత్య కళా ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. శుక్రవారం హైదరాబాద్ కు చెందిన చిన్నారి సింగంశెట్టి తమోజ్ఞ వల్లి చేసిన నృత్య కళా ప్రదర్శన సబికులచే శెభాష్ అనిపించింది. శ్రీమతి గొల్లపల్లి లలిత ధనలక్ష్మి ( లలిత ఫైన్ ఆర్ట్స్) వద్ద శిక్షణ పొందిన ఆ చిన్నారి భరతనాట్యంలో వివిధ ప్రదర్శనలు ఇచ్చి రాష్ట్ర, జాతీయస్థాయిలో అవార్డులు పొంది పలువురు ప్రముఖులచే ప్రశంసలు అందుకుంది. కాగా వర్గల్ క్షేత్రం వద్ద హిందోళ రాగం ఆది తాళంలో మామతు శ్రీ సరస్వతి పాట ద్వారా తన విశేష అభినయాన్ని ప్రదర్శించి అమ్మవారి ఆశీస్సులు అందుకుంది. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు చిన్నారి తమోజ్ఞ వల్లిని అమ్మవారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు.

## ఆముదాలపల్లిలో శుక్రవారం గ్రామసభ



**శంకరపట్నం,అక్టోబర్ 04(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్ కుమార్ హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు,బాలింతలు,చిన్న పిల్లలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. ఆరోగ్య సంరక్షణ పట్ల శ్రద్ధ వహించాలన్నారు. చిన్నపిల్లలకు అన్నప్రసాన్న చేసి అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్,పల్లె దవాఖాన డాక్టర్ శ్రావణి, అంగన్వాడీ టీచర్లు సుజాత, సంతోష, ఏఎన్ఎంలు స్వర్ణ, ఆశ,సుజాత,సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## డా.జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండవ రోజు ఆట



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్4 (మన వార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని డా.జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,మాజీ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డా.గడల.శ్రీనివాసరావు పిలుపు మేరకు,శ్రీనగర్ కాలనీ,3వ లైన్ లో గల జనహిత ప్రాంగణంలో తెలంగాణలో పూల పూజించే పండుగను,కొత్తగూడెం ఆడపడుచులు తీరొక్క పూల అల్లికలు గల బతుకమ్మను ఆట,పాటలతో సంతోషంగా జరుపుకోవాటానికి జనహిత ప్రాంగణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన్నారు. ఆడపడుచులు ఇంత చక్కటి గ్రౌండ్ ఏర్పాటు చేసిన డా.గడల.శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమాన్ని డా.జి.యస్.ఆర్.ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు.జోగారావు,ట్రస్ట్ మేనేజర్ చంద్రగిరి.అంజి,ట్రస్ట్ సభ్యులు ఆరెల్లి.శ్రీనివాస్ పర్యేక్షిస్తున్నారు.

## ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడం అదృష్టంగా భావించాలి



**-పదవి విరమణ పొందిన ఓదెలుకు సన్మానం**
**-అసోసియేషన్ అధ్యక్షులు మాటే రవీందర్**

**హసన్ పర్తి అక్టోబర్ 4(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడం అదృష్టంగా భావించి అందరూ మన్ననలను పొందాలని హసన్ పర్తి టీచర్ అసోసియేషన్ అధ్యక్షులు మాటే రవీందర్ అన్నారు. శుక్రవారం హసన్ పర్తి మండల కేంద్రంలో స్థానిక టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 19వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుడిగందుల సురేష్ రెండు సంవత్సరాలు పాటు జరిగిన నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన వేల్పుల ఓదేలు, అవార్డు గ్రహీతలు ఎస్ రాజేశ్వరి,ఆర్ కిరణ్ కుమార్ పదోన్నతుల పొందిన చిదర రఘువీర్,ఎస్ పార్థసారథిలను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వల్లాల సదానంద అధ్యక్షతన జరిగిన సమావేశంలో రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేస్తూ స్థానిక ప్రజల ఆదరాభిమానాలను పొందాలని తెలిపారు. సామాజిక స్పృహతో పనిచేసి విద్యార్థులను ఉత్తమ పౌరులు తీర్చేందుకు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. తమ అసోసియేషన్ సభ్యులు పదవి విరమణ పొందడం తో పాటు పలువురు జిల్లా అవార్డులను స్వీకరించడం, మరికొంతమంది పదవులు పొందడం అభినందనీయమని అన్నారు. ఈ మేరకు అసోసియేషన్ జరిగిన ఎన్నికల్లో మళ్ళీ అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా మాటేటి రవీందర్, గుడి కందుల సురేష్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఉపాద్యాయులు అభినందించారు. అనంతరం ఉపాధ్యక్షులుగా ఎస్ రాజేశ్వరి సారంగపాణి కోశాధికారిగా జి లక్ష్మణ్ తో పాటు పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి



**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు,**
**వేములవాడ, అక్టోబర్ 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):** శుక్రవారం ఖరీఫ్ సీజన్ 2024 సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు పై సన్నాహక సమావేశం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ , పిడి డిఆర్డిఏ శేషాద్రి, అగ్రికల్చర్ ఆఫీసర్ అబ్జల్ బేగం, సివిల్ సప్లై అధికారి వసంత లక్ష్మి, డి.ఎం. మార్కెటింగ్ ప్రకాష్,డిఎం సివిల్ సప్లై రజిత, డి.సి. ఓ. రామకృష్ణ లీగల్ మెట్రాలజీ, డి.పి.ఎం. లు, ఏ . పి.ఎం.లు, సి.సి.లు, ప్యాక్స్ సెంటర్ ప్రతినిధులు, రైస్ మిల్లులు ప్రసిడెంట్లు, అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు కార్పొరేట్ వైద్యం అందాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం



**-డిసిసి అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి**
**గజ్వేల్ అక్టోబర్ 04(మన వార్త ప్రతినిధి జీ మురళి)** రాష్ట్రంలోని పేదలందరికీ కార్పొరేట్ వైద్యం అందాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు శుక్రవారం వేలూరులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని, దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇందుకోసం రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ వారి జీవితాలలో వెలుగులు నింపడమే ప్రధాన ధ్యేయంగా ముందుకెళుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, నాయకులు తోట ముత్యాలు, కీసర వెంకటేష్, గోవర్ధన్ రెడ్డి, బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి అధికారుల పర్యటన..




**శంకరపట్నం,అక్టోబర్ 04 (మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)** శంకరపట్నం మండలంలో శుక్రవారం జాతీయస్థాయి అధికారులు పర్యటించారు. మండలంలోని చింతగుట్ట మరియు ఎరడపల్లి గ్రామాలలో జాతీయస్థాయి అధికారులు రాజేష్, అఖిల్ మోన్,లు ప్రభుత్వ పథకాల పరిశీలనలో భాగంగా నర్సరీలు,చెరువుల పూడికతీత, పంట కాలువలు తదితర పనులను పరిశీలన అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి,ఆర్,డి,ఓ శ్రీధర్,డిప్యూటీ సీఈవో పవన్, ఏపీడి కృష్ణ, ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రభాకర్, ఎస్ బి ఎం రమేష్, ఏపీవో శారద, ప్రత్యేక అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా లయన్స్ క్లబ్




**-బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ....**
**వేములవాడ,అక్టోబర్ 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** వరద బాధితులకు అండగా ఉంటామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కటకం శ్రీనివాస్ తెలిపారు, నిత్యవసర సరుకులు పంపిణీలో భాగంగా శుక్రవారం వేములవాడ పట్టణంలోని హరిమల ఫంక్షన్ హాల్ లో లయన్ ఎమర్జెన్సీ సర్వీస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి సంబంధించిన బాధితులకు ఒక్కొక్కరికి దాదాపు 4 వేల రూపాయల విలువగల నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు కటకం శ్రీనివాస్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వల్ల బుడగ జంగాల వారి కుటుంబాలకు తీవ్రంగా నష్టం వాటిల్లిందన్నారు. ఇలాంటి సమయంలో వరద బాధితులను ఆదుకునేందుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిపల్లి వెంకటేశ్వర్ రావు, మల్టీపుల్ చైర్మన్ హన్మాండ్ల రాజిరెడ్డి,డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ తీగల వెంకటేశ్వర్ రావు, పాస్ట్ రీజినల్ చైర్మన్ గోగికర్ శ్రీనివాస్, జోన్ చైర్మన్ మారం కుమార్, ప్రెసిడెంట్ కటకం శ్రీనివాస్, సెక్రటరీ బాశెట్టి శ్రీనివాస్, కోశాధికారి వరాల వెంకట కృష్ణ పాల్గొన్నారు.

# జీడిమెట్ల పీస్స్ బాలానగర్ డిసిపి ప్రెస్ మీట్



**మన వార్త ప్రతినిధి మేడ్చల్ జిల్లా శుక్రవారం:** అధికారులను బురిడీ కొట్టిస్తు, ఫేక్ ల్యాండ్ డాక్యుమెంట్లు సృష్టించి సొమ్ము చేసుకుంటున్న ముఠా ను అరెస్ట్ చేసిన జీడిమెట్ల పోలీసులు,ఇందులో కుత్బుల్లాపూర్ బి అర్ ఎస్ పార్టీ నాయకురాలు పద్మజ రెడ్డి ప్రధాన నిందితురాలు.గత కొంత కాలంగా బ్రతికున్న వారిని చనిపోయినట్లు గా చిత్రీకరిస్తూ,వారి పేర్లతో ఉన్న భూములపై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి మోసాలకు పాల్పడుతున్న పద్మజ అనే మహిళతో పాటు మరో ఐదుగురు.ప్రేమ్ కుమార్(37),గగనం నరేంద్ర(25),వట్రం రవి శంకర్(38),మేకల హరీశ్ (36),రేపాక కరుణాకర్(34),నిందితుల ముఠా ను అరెస్ట్ చేశారు పోలీసులు.వారి వద్ద నుండి ఆదార్ కార్డు మోడీఫికేశన్ మిషన్, ఫేక్ డాక్యుమెంట్లు స్వాదీన పరుచుకుని రిమాండ్ కు తరలించారు. గతంలో వీరిపై మూడు రాచకొండ,హైదారాబాద్,సైబరాబాద్ కమిషనరేట్ల లోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని తెలిపిన పోలీసులు.ఈ సందర్భంగా బాల నగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో నిందితుల డీసీపీ సురేష్ కుమార్ వివరాలు వెల్లడించారు .

# గ్రామపంచాయతీ కార్మికులకు కంటి పరీక్షలు..




**అక్టోబర్ 4 : ఇల్లందకుంట ( మన వార్త ప్రతినిధి)**
ఇల్లందకుంట మండలంలోని శుక్రవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇల్లందకుంట మండల వైద్య అధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న కార్మికులకు కంటి వరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ తులసీదాసు మాట్లాడుతూ స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య అధికారి ఉప వైద్యాధికారి ఆదేశాల మేరకు మండలంలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరికీ ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ప్రజల కంటి లోపల ఉన్న కంటి సమస్యలను గుర్తించి క్యాటరాక్ట్ %డ%కంటి పొరల సమస్యలు ఉన్నవాళ్ళకు ఆపరేషన్ కి రిఫర్ చేశామని, ఆపరేషన్ అవసరంలేని కార్మికులకు కంటి అందాలను అందజేసినట్టు డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ జలంధర్ ,ఎంపీడీఓ పుల్లయ్య. ఏపీఓ రాజేశ్వర్ రావు, డాక్టర్ కళ్యాణ్,శ్రీనివాస్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల కోసం సీసీ కెమెరాల ఏర్పాటు



**ఇల్లంతకుంట అక్టోబర్04( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు.)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని పోత్తూరు గ్రామంలో మానేరు వాగులో తరచు దొంగలు మోటార్లు,మోటార్ వైర్లు,పైపులు దొంగిలించడంతో అనేకసార్లు రైతులు పోలీసులకు పిర్యాదు చేసారు.అయినా దొంగతనాలు కావడంతో స్పందించిన బిజెపి మండల ఉపాధ్యక్షులు గుంటి మహేష్ స్వంత డబ్బులతో పోత్తూరు బ్రిడ్జి పై సీసీ కెమెరా ఏర్పాటు చేసారు.హర్షం వ్యక్తం చేసిన రైతులు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చక్రాల కార్తీక్,రమేష్,గుంటి అనిల్,మల్లేశ్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించాలి..



**-మండల ప్రత్యేక అధికారి పుల్లయ్య...**
**అక్టోబర్ 4 ఇల్లందకుంట ( మన వార్త ప్రతినిధి )**
సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని ప్రజలు ఎవరు ఎలాంటి ఇబ్బందులు పడకుండా బతుకమ్మ ఘాట్లలో ఏర్పాటు చేయాలని మండల ప్రత్యేక అధికారి పుల్లయ్య అన్నారు.ఇల్లందకుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రోజున బతుకమ్మ ఏర్పాట్లపై కార్యదర్శిలు, మాజీ ప్రజా ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే బతుకమ్మ వేడుకలకు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చెరువుల దగ్గర కుంట్ల దగ్గర అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం



**-బిజెపి జిల్లా సభ్యత్వ కన్వీనర్ మల్లారపు సంతోష్ రెడ్డి**
**గంభీరావుపేట అక్టోబర్ 4,మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నవోదు కార్యక్రమం లో భాగంగా శుక్రవారం రోజున జిల్లా కన్వీనర్ మల్లారపు సంతోష్ రెడ్డి పాల్గొని బిజెపి సభ్యత్వ నమోదు. మండలంలో నీ వివిధ గ్రామాల్లో సభ్యత్వం పూర్తయిన పత్రాలను జిల్లా సభ్యత్వ కన్వీనర్ మల్లారపు సంతోష్ రెడ్డి కి బిజెపి మండల కన్వీనర్ మద్దుల రాజిరెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి కో కన్వీనర్ మండల ప్రధాన కార్యదర్శి దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ సీనియర్ నాయకులు ప్రశాంత్ రావు, సివంది నారాయణ, బూత్ అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ తోపాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నేడు దివంగత కాక వెంకటస్వామి జయంతి వేడుకలు: అధికారికంగా నిర్వహిస్తున్నప్రభుత్వం



**-కాంగ్రెస్ పార్టీకి దిక్సూచి కాకా వెంకటస్వామి.**
**మంచిర్యాల్ అక్టోబర్ 04 ( మన వార్త ప్రతి నిధి)**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ కేంద్రమంత్రి దివంగత కాక వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు శనివారం హైదరాబాదులో నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో పెద్ద సంఖ్యలో కాక అభిమానులు హైదరాబాదుకు తర్లుతున్నారు. మొదట బ్యాంకు పాండు పై ఉన్నటువంటి కాకా విగ్రహానికి పూలమాలవేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇతర మంత్రివర్గ సహచరులు ఎమ్మెల్యేలు నివాళులర్పించనున్నారు. అనంతరం రవీంద్రభారతిలో నిర్వహించే జయంతి వేడుకలను కాక తనయులు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోదు కాకా మనవడు పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణలు ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై కాక ప్రజలతో పాటు పార్టీకి చేసిన సేవలను కొనియాడనున్నారు. అంతేకాకుండా ఆరు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీకి నిత్య కార్యకర్తల పనిచేసిన మహానేత అని కూడా సభలో వెల్లడించనున్నారు. హైదరాబాదు లాంటి మహానగరంలో నిరుపేదల గృహ వసతి కోసం పోరాడి వారికి నివాసాలు కల్పించి వారి గుండెల్లో గుడిసెల వెంకటస్వామిగా నిలిచిపోయినటువంటి నాయకుడు కాక వెంకటస్వామి అని కూడా పేర్కొననున్నారు. పార్టీలో చేరిన నాటి నుండి మరణించేంతవరకు పార్టీ వీడని మహా నాయకుడు కాకా అని ఆయన అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కూడా ఈ సభలో చెప్పనున్నారు. పార్టీకి కాకా చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని జయంతిని వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని వెల్లడించనున్నారు. ఈ జయంతి వేడుకలను ఆయన తనయులు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు వివేక వెంకటస్వామి గడ్డం వినోదులు మాట్లాడుతూ తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సేవకు అంకితం అవుతామని పేర్కొన్నారు. తన తండ్రి లాంటి గొప్ప నాయకుడు పుత్రులుగా రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్నందుకు గొప్పగా ఉందని వారు పేర్కొన్నారు. తన తండ్రి చెప్పినట్టుగా ప్రజాసేవే పరమావధిగా పని చేస్తూ ముందుకు వెళతామని చెప్పారు .విశాఖ చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ తండ్రి పార్టీకి చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని జయంతిని వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం తమ జీవితంలో మరిచిపోలేమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆపరేషన్ గ్రీన్ హంట్ తుపాకీ చప్పులతో దద్దరిల్లిన దంతేవాడ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 4 (మన వార్తా ప్రతినిధి )**
ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ రేంజ్ పరిధిలోని దంతేవాడ నారాయణపూర్ సరిహద్దు లోని అడవుల్లో మరోసారి తూపాకి మోతలతో దద్దరిల్లాయి.దంతెవాడ-నారాయణపూర్ సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగినట్టుతెలిసింది,పోలీసుల కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు హతం అయినట్లు పోలీసు వర్గాలుచెబుతున్నాయి.ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు. పోలీసులకు మావోయిస్టులకు ఇంకా కొనసాగుతున్నట్టు తెలుస్తుంది,మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా ఆపరేషన్ గ్రీన్ హంట్ ను ముమ్మరంగా చేస్తోంది కేంద్రం. భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తూ.మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలుస్తుంది.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టును ప్రారంభించిన కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 4( మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ.ఫ్యామిలీ డిజిటల్ కార్డుతో బహుళ ప్రయోజనాలు.సంక్షేమ పథకాల అమలును సులభతరం చేసేందుకు డిజిటల్ కార్డు దోహదం.సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలి.ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.పాల్వంచ.ఫ్యామిలీ డిజిటల్ కార్డుతో బహుళ ప్రయోజనాలు చేకూరుతాయినీ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని బొల్లోరుగూడెం 10వ వార్డ్ లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టును సర్వే ప్రారంభించి, అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలును సులభతరం చేసేందుకు డిజిటల్ కార్డు దోహదపడుతుందని అన్నారు. ఇంటింటి సర్వే చేస్తున్న అధికారులు ఉద్యోగ ఉపాధి రీత్యా ఇంటి వద్ద లేని వారికోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలిని కోరారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా, మరింత సమర్థవంతంగా అమలు చేయడానికే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్నట్ట చెప్పారు. వన్ స్టేట్ %-% వన్ కార్డు ఆలోచనతో చేపట్టిన ఈ బహుళ ప్రయోజన కార్డుల జారీ ప్రక్రియను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, రైతు బీమా, రైతు భరోసా, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు 30 శాఖలు 30 రకాలుగా సమాచారం సేకరించడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయినీ, అలా కాకుండా అర్హులైన వారందరూ ఒకే కార్డు ద్వారా ఈ సేవలు పొందడానికి వీలుగా ఫ్యామిలీ డిజిటల్.కార్డుఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డిఓ డి మధు, తహసీల్దారులు వివేక్, పుల్లయ్య ఎంపీడీవోలు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ ఎస్ఐ సుమన్, సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, డీ సుధాకర్, శనగారపు శ్రీనివాసరావు, జకరయ్య, ఎస్.కె లాల్ పాషా, ఆదినారాయణ, కిరణ్ రెవెన్యూ అధికారుల, సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగల కమిటీ హాల్ నిర్మాణానికి నాలుగు లక్షల ప్రొసి డింగ్ మంజూరు చేయించిన మాజీ సర్పంచ్



**అక్టోబర్ 4 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని బేడ బుడగ జంగాల సంఘం కమిటీ హాల్ అభివృద్ధి కోసం 20వ వార్డ్ మాజీ కౌన్సిలర్ చిత్తారి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.వెంటనే స్పందించిన బృంగి ఆనంద్ కుమార్ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో మాట్లాడి బేడా బుడగ జంగల కమిటీ హాల్ కోసం నాలుగు లక్షల ప్రొసీడింగ్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతులమీదుగా బేడ బుడగ జంగం పెద్దలకు అందించడం జరిగింది. బేడ బుడగ జంగాల కమిటీ హాల్ నిర్మాణానికి నాలుగు లక్షలు సరిపోకపోతే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తో మాట్లాడి మరో ఐదు లక్షలు తీసుకురావడానికి కృషి చేస్తానన్న 20వ వార్డు మాజీ కౌన్సిలర్ చిత్తారి శ్రీనివాసులు. బేడ బుడగ జంగాల కమిటీ హాల్ అభివృద్ధి పనులు ఏ విధంగా చేయాలో అనే అంశంపై పరిశీలించడానికి కల్వకుర్తి మున్సిపాలిటీ ఏ ఈ వచ్చి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ బేడ బుడగ జంగాలకు అన్నివేళలా అండగా ఉంటానని ఎటువంటి పనులు ఉన్న చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిత్తారి శ్రీనివాసులు.బేడ బుడగ మాజీ అధ్యక్షులు కొండపల్లి వెంకటయ్య.చిత్తారి శివరాములు. చిత్తారి సత్యం. కొండపల్లి వెంకటయ్య. కళ్యాణం వెంకటయ్య. వారణాసి చంద్రయ్య. చిత్తారి సుదర్శన్. సిరిగిరి జగన్. చిత్తారి చంద్రకాంత్. వారణాసి చందు. బేడ బుడగ జంగాల కులస్తులు తదితరులు పాల్గొన్నారు.